# జిల్లాలో భూఅక్రమార్కులపై ఉక్కుపాదం



**- అన్యాక్రాంతం అయినట్లు ఆధారాలతో ఫిర్యాదు వస్తే బాధ్యులపై కలెక్టర్, ఎస్పి లు కఠిన చర్యలు తీసుకోవాలి**

**- సెస్ అక్రమాల పై ప్రభుత్వం సీరియస్.**

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామం**

**:మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్**

( జనవహిణి బ్యూరో భానుబాబు)సిరిసిల్ల 30, జనవరి 2024:

జిల్లాలో భూఅక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలనీ జిల్లా యంత్రాంగానికిలి రాష్ట్ర రవాణా, బీసి సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.మంగళవారం అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల ప్రగతి పై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో రాష్ట్ర రవాణా, బీసి సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, జిల్లా ఫారెస్ట్ అధికారి బాలమని తో కలిసి సిరిసిల్ల లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...2014 కు ముందు ప్రభుత్వ భూమిగా రికార్డ్ లో ఉండి.. తర్వాత అన్యాక్రాంతం అయిన భూముల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.
అన్యాక్రాంతం అయిన భూములను బూబకాసరుల కబంధ హస్తాల నుంచి విడిపించి
తిరిగి స్వాధీనం చేసుకోవాలనీ జిల్లా యంత్రాంగంకు విస్పష్ట ఆదేశాలు జారీ చేశారు.
స్వాధీనం చేసుకున్న స్థలాలను విద్యా సంస్థల నిర్మాణాలు, ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించుకోవాలన్నారు.జిల్లాలో బిడ్డ పెళ్లి కోసమో, తమ బిడ్డల ఉన్నత చదువుల కోసమో ముందు చూపుతో పైసా పైసా కూడ బెట్టి కొనుగోలు చేసిన ప్లాట్ లను సైతం
రాజకీయ పలుకుబడి , అధికారుల అండ, కండ బలంతో కబ్జాకొరులు కైంకర్యం చేసిన ఘటనలు ఉన్నాయన్నారు.తమ స్థలాలను ఎవరైనా ఆక్రమించుకుంటే ప్రజలు తగు ఆధారాలతో జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేయాలనీ మంత్రి చెప్పారు. మీడియా దృష్టికి తేవాలన్నారు. భూ ఆక్రమణల కోరలుపీకికబ్జాదారుల ఆధీనంలోని భూములను విడిపించి నిజ యజమానులకు వాటిని అప్పగిస్తామనిచెప్పారు.భూ కబ్జాదారుల పై కూడా కఠిన చర్యలు తీసుకునీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు.సెస్ లో అక్రమాలపై ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. సెస్ లో అలసత్వం, అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం ఉపేక్షించేదిలేదన్నారు. సెస్ లో జరిగిన అక్రమాల గురించి ప్రజలకు ఏదైనా సమాచారం ఉంటే కలెక్టర్, ఎస్పి దృష్టికి ఆధారాలతో తీసుకువస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

నేతన్నలకు ప్రభుత్వం వెన్ను దన్నుగా ఉంటుంది- అధికారులకు నేతన్నలలో మనోధైర్యం ను నింపాలిసిరిసిల్ల నేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా వెన్నుదన్నుగా ఉంటుందని మంత్రి శ్రీ పోన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.ఈ విషయంపై ప్రభుత్వం ఇప్పటికే కూలంకషంగా, లోతుగా చర్చించిందన్నారు. సిరిసిల్ల నేతన్నలకు 365 రోజులు పని కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. బతుకమ్మ చీరలతో పాటు పాలి కాటన్ ఉత్పత్తికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డర్లు ఇవ్వనుందన్నారు.వస్త్ర తయారీకి అవసరమైన యార్న్ ను ప్రభుత్వమే సరఫరా చేయనుందన్నారు.
వర్కర్ టు ఓనర్ పథకానికి లబ్ధిదారులను గుర్తించేందుకు సేట్లు, ఆసాములతో కాకుండా నేరుగా కార్మికులు, కార్మిక సంఘాలు ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ,చర్చించి వారి అభిప్రాయాలను తీసుకావాలనీ సంబంధిత అధికారులకు సూచించారు.
వర్కర్ టు ఓనర్ పథకం కింద పవర్ లూమ్ లు లేని కార్మికులకు యూనిట్లను కేటాయిస్తామని మంత్రి తెలిపారు.టెక్స్టైల్ పార్క్ లో 2014 కు ముందు 119 పవర్ లూమ్ యూనిట్ లు ఉండగా 2023 నాటికి 60 కి తగ్గాయని అధికారుల నివేదికలు చెబుతున్నాయని మంత్రి అన్నారు. దీనిని బట్టి వస్త్ర పరిశ్రమ బలోపేతానికి ఎవరు అండగా నిలిచారో అర్థం చేసుకోవచ్చనన్నారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.అధికారులు కూడా క్షేత్రస్థాయిలో నేతన్నలలో మనోధైర్యాన్ని నింపేందుకు కృషి చేయాలని మంత్రి సూచించారువచ్చే వేసవిలో జిల్లాలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలివచ్చే వేసవిలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ మిషన్ భగీరథ అధికారులను రాష్ట్ర రవాణా, బీసి సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.జిల్లాలో వర్షపాతం తక్కువగా నమోదు కావడం,జల వనరులలో నీటి నిల్వ తక్కువ ఉండడం వల్ల వచ్చే వేసవిలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సోర్స్, స్టోరేజ్ సిస్టమ్, డిస్ట్రి బ్యూషన్ సిస్టమ్ లను పున:సమీక్షించి సోర్స్ పాయింట్ నుంచి ఎండింగ్ పాయింట్ వరకూ మిషన్ భగీరథ అధికారులు పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులు మూడు రోజుల్లోగా ఎక్సర్ సైజ్ పూర్తి చేయాలన్నారు. వేసవిలో త్రాగునీటి సరఫరా అన్ని గ్రామాలకు నిరంతరరాయంగా జరిగేలా చూడాలన్నారు.చేప పిల్లల విత్తన ఉత్పత్తికి మధ్య మానేరు జలాశయం కేంద్ర బిందువు కావాలితెలంగాణ మొత్తానికీ చేప పిల్లల విత్తన సరఫరా కు రాజన్న సిరిసిల్ల జిల్లా అన్ని విధాలుగా అనువుగా ఉందన్నారు. మధ్య మానేరు జలాశయం కేంద్రంగా చేప పిల్లల విత్తన ఉత్పత్తి కి కేంద్ర బిందువుగా చేసి ఇక్కడి నుంచే తెలంగాణలోని అన్ని జలాశయాలకు చేప పిల్లలను సరఫరా చేసే కార్యచరణ సిద్ధం చేయాలని మంత్రి ఫిషరీస్ అధికారులకు సూచించారు.ముంపు గ్రామాల మత్స్యకారులకు కేజ్ కల్చర్ ద్వారా ఉపాధిమిడ్ మానేరు ముంపు గ్రామాల్లోని సుమారు 1000 మంది మత్స్య కారులకు కేజ్ కల్చర్ ద్వారా ఉపాధి కల్పిస్తామని మంత్రి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచన మేరకు ఉపాధి కల్పన కు ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు.ముంపు గ్రామాల సమస్యలపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. వారి సమస్యలు ఇక కొనసాగవద్దని మంత్రి స్పష్టం చేశారు. ముంపు గ్రామాల పెండింగ్ సమస్యలను మొత్తం పరిష్కరించాలని చెప్పారు. ముంపు గ్రామాల యువతకు అవగాహన, శిక్షణా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వం ద్వారా స్వయం ఉపాధి కార్యక్రమాల ను అందజేయ్యాలని చెప్పారు.

## జిల్లాను పది ఫలితాల లో ముందంజలో నిలపాలి

రానున్న మార్చి లో జరుగనున్న పదో తరగతి పరీక్షల్లో జిల్లా విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన చూపి మంచి ర్యాంకులు సాధించేలా, ఫలితాలలో జిల్లాను ముందంజలో నిలిపేలా విద్యా శాఖ అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ స్కూళ్లు, వివిధ గురుకుల పాఠశాలలోని విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తామన్న హామీ పత్రాన్ని సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ ల నుంచి తీసుకోవాలని చెప్పారు.ప్రభుత్వ విద్యా సంస్థలు మంచి ఫలితాలు సాధించేలా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, డైలీ టెస్ట్ లు, రివిజన్ తరగతులు, మోటివేషన్ క్లాస్ లు నిర్వహించాలని చెప్పారు. పిల్లల చదువుల పై స్కూల్ ల బాధ్యులు, హాస్టల్ వార్డెన్లు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.గుడి చెఱువులో సరిపడా నీరు నిల్వ ఉండేలా చూడాలివేములవాడ పట్టణపరిధిలో త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వేములవాడ గుడి చెరువు లో నీటి నిల్వలు సరిపడా ఉండేలా చూసుకుంటూ త్రాగునీటి, సాగునీటి సమస్యలు లేకుండా చూడాలన్నారు.మహాశివరాత్రి కి వచ్చే భక్తులకు త్రాగు నీటికి మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు.స్టార్ట్ చేయని పనుల వివరాలను అందజేయండి
స్టార్ట్ చేయని పనుల వివరాలను ఇంజనీరింగ్ విభాగాలు వెంటనే ప్రభుత్వానికి నివేదించాలని మంత్రి అధికారులకు సూచించారు.సంబంధిత ఎమ్మెల్యే కన్సెంట్ లెటర్ ఇస్తే వాటికి తిరిగి అనుమతి ఇస్తామని చెప్పారు.క్రిటికల్ కేర్ యూనిట్ కు స్థల సేకరణ చేయాలిప్రభుత్వ మెడికల్ కళాశాల పురోగతిపై చర్చించిన మంత్రి శ్రీ పోన్నం ప్రభాకర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుబంధంగా నిర్మించనున్న క్రిటికల్ కేర్ సెంటర్ , ఇతర అనుబంధ విభాగాలు, క్వార్టర్ ల భూ సేకరణ పై అధికారులతో సమీక్షించారు. అవసరమైన స్థలానికి సంబంధించి ల్యాండ్ పూలింగ్ ప్రాసెస్ ను నిబంధనల మేరకు పూర్తిచేసి ఫైనల్ అలాట్మెంట్ సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని రెవెన్యూ అధికారులక్కు మంత్రి సూచించారు.

## మాది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం
## - ఉత్తమ సేవలు అందిస్తే అభినందిస్తాం
## - నిర్లక్షం చేస్తే చర్యలు తీసుకుంటాం
## - మంత్రి పొన్నం ప్రభాకర్

రాష్ట్రంలోని ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీగా ఉంటుందని మంత్రి అన్నారు.
ఉత్తమ సేవలు అందించే అధికారులకు ప్రశంసతో పాటువిధుల్లో నిర్లక్షం చేస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజా పాలనలో అధికారుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని మంత్రి తెలిపారు.



## ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...

వేములవాడ పట్టణపరిధిలో త్రాగు నీటికి,సాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేములవాడ గుడి చెరువు లో నీటి నిల్వలు సరిచూసుకోవాలన్నారు. మహాశివరాత్రి కి వచ్చే భక్తులకు త్రాగు నీటికి మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు
ఆగ్రహారంలో బీసీ బాలికల హాస్టల్ కొరకు ప్రభుత్వ విప్ కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.రుద్ర%శీ%గి మండల కేంద్రం నుంచి కొచ్చాగుట్ట తండా రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలన్నారు.వట్టిమల్ల సనుగుల మధ్య వర్షకాలం రాకపోకలకు ఇబ్బంది ఎదురవుతున్న దృష్ట్యా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు.ముంపుగ్రామాల ప్రజలుకు స్వయం సహాయకచర్యల్లో భాగంగా కుటీర పరిశ్రమలతో పాటు , ఫిషరీష్ విభాగంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని చూసించారు. అగ్రహారం పరిధిలో గుట్టల భూముల విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.నేతన్నలకు 365 రోజులు పని కల్పించే పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు.పాఠశాల విద్యార్థులకు పాలీకాటన్ దుస్తులు అందించే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు.నేతన్నలను ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా రాష్ట్రప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.సెస్ లో జరిగిన అవినీతి పై విచారణ వేగవంతం చేయాలన్నారు.
అగ్రహారం గుట్టల్లో ప్రభుత్వ భూముల లెక్కా తేల్చాలి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- జిల్లాలోని ప్రభుత్వ భూముల వివరాలు గూగుల్ మ్యాప్ లో కనిపించేలా చూడాలి
వేములవాడ మండలం అగ్రహారం సమీపంలోనీ గుట్ట లో ప్రభుత్వ, ప్రైవేటు భూముల లెక్కలను తేల్చాలని జిల్లా కలెక్టర్ సూచించారు ప్రభుత్వ భూమిలోని గుట్టల లెక్కలను హద్దులను నిర్ణయించాలని, పెన్సింగ్ తో ప్రొటెక్షన్ చేయాలనివిప్ ఆది శ్రీనివాస్ అధికారులకు సూచించారు. దాని హద్దులు నిర్ణయించకపోవడంతో మట్టి, గ్రానైట్ తరలిపోతుందని, ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుందని విప్ తెలిపారు. ప్రభుత్వ భూమిలోని గుట్టల నుంచి మట్టి, గ్రానైట్ అక్రమంగా తరలించిన వారి నుంచి పెనాల్టీ వసూలు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ భూముల వివరాలు గూగుల్ మ్యాప్ లో కనిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఆర్డీఓ లుఆనంద్ కుమార్ ,మధు సూదన్ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం



కామారెడ్డి, జనవరి 30, జనవాహిణి కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించుటలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. లక్ష్మణ్ సింగ్ అన్నారు. కుష్టు వ్యాధి వంశ పారంపర్యం కాదని, శాపం..పాపం అంతకన్నా కాదని, బహుళ ఔషద చికిత్సతో నయం చేయవచ్చని అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రతి ఏటా జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు పక్షం రోజుల పాటు కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నాయి అన్నారు. మంగళవారం గాంధారి మండలం వంద్రికల్ గ్రామంతో పాటు పలు గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, పాఠశాలలో కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైకో బ్యాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా ద్వారా కుష్టు వ్యాధి చర్మానికి లేదా నరాలకు వస్తుందని, ఇది చాలా నెమ్మదిగా పెరిగి 3 నుండి 5 సంవత్సరాల తరువాత బహిర్గతమవుతుందని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా ఎవరికైనా ఈ వ్యాధి రావచ్చని, సరైన చికిత్స ద్వారా ఆరు మాసాల నుండి ఏడాదిలోగా పూర్తిగా నయమవుతుందని, సామాజిక జీవిత గడపవచ్చని అన్నారు. చర్మంపై తెల్లని, ఎర్రని, రాగి వర్ణం మచ్చలు కలగడం కుష్టు వ్యాధి లక్షణాలని,, కళ్ళు లేక చేతులలో తిమ్మిర్లు రావడం, బలహీనత గా ఉండడం,, స్పర్శ లేకపోవుట కనిపిస్తాయని, భయం వీడి వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా చికిత్స పొందాలని సూచించారు. జిల్లాలో నేటి వరకు 42 మంది కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ప్రతి వారం వారి కొరకు వైద్య శిబిరం నిర్వహించి మందులు అందజేస్తున్నామని, ఇది నిరంతరం జరిగే కార్యక్రమమమని అన్నారు. ఏడాదిలో రెండు పర్యాయాలు ఏం.సి.ఆర్. చెప్పులు, సెల్ఫ్ కేర్ కిట్స్ ఇస్తున్నామని లక్ష్మణ్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ చంద్రశేఖర్, లెప్రసీ అధికారి శిరీష, డిపిఎమ్ ఓ రాధాకిషన్, తదితరులు పాల్గొన్నారు.

## పలు కాలనీ లలో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటున్న

# కార్పొరేటర్ మెట్టు కుమార్





పటాన్చెరు జనవరి 30 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

పటాన్చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తాం అని ఆయన అన్నారుపటాన్చెరు డివిజన్ పరిధిలోని రజక బస్తీలో ఈరోజు ఉదయం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ బస్తీలోని ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.డ్రైనేజీ సమస్య అలాగే దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరగా, త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది జి హెచ్ ఎం సి అధికారులతో కార్పొరేటర్ వెంటనే మాట్లాడి, డ్రైనేజీ సమస్యను శిఘ్రమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.అనంతరం గొల్లబస్తీలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కాలనీవాసులతో చర్చించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు సమస్యను స్థానికులు కార్పొరేటర్కి తెలియజేయగా, నిర్మాణం ఆగిపోయిన సిసి రోడ్డు పనులు పూర్తి చేయిస్తానని, అలాగే మిగతా వీధులలో కూడా నూతన సిసి రోడ్ల నిర్మాణం చేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగిందని కాలనీవాసులు తెలపడం జరిగింది.

# కామారెడ్డిలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి



కామారెడ్డి, జనవరి 30, జనవాహిణి దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యజించి పోరాడి అసువులు బాసిన ఎందరో మహానుభావుల పుణ్యఫలంగా మనమీనాడు స్వేచ్ఛ దేవాయువులు పీల్చగలుగుతున్నామని, ఈ సందర్భంగా వారి చిరస్మరనీయ సేవలు స్మరించుకొని, వారి ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ సహాయనిరాకరణ, సత్యాగ్రహమనే ఆయుధాలతో అహింసా మార్గంలో స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన అమరవీరుల సేవలు,, వారి త్యాగాలను స్మరించుకొని రెండు నిముషాలు మౌనం పాటించుటకు ప్రతి ఏటా ఈ రోజు సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఆ మహానీయుల ఆత్మ శాంతికై అధికారులు, ఉద్యోగులు రెండు నిముషాలు మౌనం పాటించారు. సరిహద్దులులేని అఖండ భారత దేశ నిర్మాణానినికి ఆనాటి మహా వీరులు ఐక్యతతో పోరాడి ప్రాణ త్యాగం చేశారన్నారు. దేశ ఆర్థికాభివృద్ధి, సామాజిక స్వేచ్ఛ కావాలనే దృఢ సంకల్పంతో 1905 కాలంలోనే యువత అంకితభావంతో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని, వారి త్యాగాలను ముందు తరాలకు తెలియజేయవలసిన బాధ్యత మనపై ఉందన్నారు.. మనం కూడా దేశాభివృద్ధిలో భాగస్వాములయి సేవ చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ,

## మానవత్వాన్ని చాటిన బాలకిషన్.

### - ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి జనవరి 30 జనవాహిణి కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మహిళకు హైదరాబాద్ లోని కిమ్స్ వైద్యశాలలో గర్భసంచి ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో దొరకకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కి తెలియజేయడంతో కామారెడ్డి జిల్లా సింగరాయపల్లి గ్రామానికి చెందిన బాలకిషన్ హైదరాబాద్ కి వెళ్లి సకాలంలో రక్తాన్ని అందించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ గతంలో చాలాసార్లు అత్యవసర పరిస్థితిలో ఉన్నవారికి, గర్భిణీ స్త్రీల కోసం,తలసేమియా చిన్నారుల కోసం రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా బాలకిషన్ నిలవడం జరిగిందని,రక్తదాతకు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,జిల్లా కలెక్టర్,రెడ్ క్రాస్ అధ్యక్షులు జితేష్ వి పాటిల్,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న తరఫున అభినందనలు తెలియజేశారు.

# జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎంపీపీ రవీందర్ గౌడ





పటాన్చెరు జనవరి 30 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

జిన్నారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన ఎంపీపీ రవీందర్ గౌడ్ ఆయన మాట్లాడుతూ ఈరోజు మనం స్వేచ్ఛ స్వతంత్రంతో బతుకుతున్నాం అంటే దానికి కారణం మహనీయుడు మహాత్మాగాంధీని గుర్తు చేశారు బ్రిటిష్ పరిపాలనలో తనదైన శైలిలో అహింసా మార్గంలో స్వాతంత్రం తీసుకొచ్చి చరిత్రలో నిలిచిపోయిన మహనీయుడు మహాత్మాగాంధీని కొనియాడారు యువత మహాత్మా గాంధీ ఆదర్శంగా ఎంచుకొని మంచి మార్గంలో ముందడుగు వేయాలని యువతకు తెలిపారు. ఈ మహనీయుని వర్ధంతి జయంతి వేడుకలు భవిష్యత్తులో పిల్లలకు మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రాములు సుధీర్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్ . యువనాయకులు కోరబోయిన నరేష్ కోటేష గౌడ్ సామాజిక సంఘ సేవకురాలు నీలం లత ప్రవీణ్ స్వామి మల్లేష్ యాదవ్ ప్రియాంక నరేష్ చారి అనిల్ బొమ్మలకుంట సురేష్ అధికారుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి.

### - ఫిబ్రవరి 1న నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారం.



నంద్యాల ప్రతినిధి. జనవరి. జనవాహిణి న్యూస్.

నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారం ఫిబ్రవరి 1న నిర్వహిస్తున్నట్లు నూతన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బవనాసి నాగమహేష్ పేర్కొన్నారు. వాసవీ భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్న రామ సత్యనారాయణ, ఏపి మహా సభ గౌరవ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి.వెంకటేష్ పాల్గొంటున్నారని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1న సౌజన్య ఫంక్షన్ హాల్ లో నూతన జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారంకు అందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని అన్నారు. ఎన్నికల్లో ఆర్యవైశ్యులు అందరూ తమకు నచ్చిన నాయకులకు ఓటు వేయాలని అన్నారు. ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాల్వ విజయ శేఖర్, మామిల్ల నాగరాజు, అడ్డగాళ్ళ మధుసూదన రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి పేట మండలంలోని దుమాల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్.



**రాజన్న సిరిసిల్ల జిల్లా:ఎల్లారెడ్డిపేట. (జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ బి. రాజు)**:దుమాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ తో పాటు ప్రగతి ప్రాంగణ నిర్మాణాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్..లి ఎల్లారెడ్డి పేట మండలంలోని దుమాల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్.దుమాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ తో పాటు ప్రగతి ప్రాంగణ నిర్మాణాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్..కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,గ్రామ సర్పంచ్ రజిత శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ హన్మంతు ఎంపిటీసీ తదితర గ్రామస్థులు..మంత్రి పొన్నం ప్రభాకర్.10 ఏళ్లలో దుమాల లో ఎం మార్పు జరిగింది...గతంలో మేము ఎక్కడికి వెళ్లిన అడ్డుకునే వారు..ఇప్పుడు మాకు ఎవరైనా సమస్యల పై వినతి పత్రాలు ఇచ్చుకోవచ్చు..కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యానికి విలువలు ఇచ్చే పార్టీ .. కంచెలు తొలగించి ప్రజా భవన్ గా మార్చాం..ప్రజా పాలన ద్వారా కోటి 5 లక్షల దరఖాస్తులు వచ్చాయి..ప్రభుత్వం నుండి దిగిపోగానే అసహనంగా మాట్లాడుతున్నారు..ఉప ఎన్నిక వస్తే జడ్పిటీసీ కాంగ్రెస్ గెలిచింది..10 ఎల్లు ఇబ్బందులు పడే పరిస్థితి ఉండేది..ఇప్పుడు ఏ సమస్య అయిన ప్రభుత్వం వింటుంది...317 జీవో సమస్యలు ఉన్నాయ్ ,9 వ ఫెజ్ ప్రాజెక్టులు పూర్తి కాలేదు..అభివృద్ధి నిరంతర ప్రక్రియ...ప్రతిపక్షాల గొంతునొక్కే పరిస్థితి ఉండదు..ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోపు మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేశాం...ఇప్పటివరకు 12 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు...కొంతమంది ఆటో వాళ్ళను రెచ్చగొడుతున్నారు..మహిళలకు బస్సు సౌకర్యం అవసరం లేదనే వారు ధైర్యంగా చెప్పండి..కొంతమంది మహిళను అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారు...ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుంది..మీకు కొత్త రూట్లో అవసరమైన బస్సులు రాబోతున్నాయి..త్వరలోనే కొత్త బస్సులు స్తున్నాయి..ఎల్లారెడ్డిపేట నా సొంత మండలం గా భావిస్తా..నేను ఎంపీగా ఉన్నప్పటినుండి ఎల్లారెడ్డిపేటకి ఏదో ఒక రూపంలో అభివృద్ధి చేస్తున్న..ఏ సమస్య ఉన్న పార్టీలకతీతంగా ెప్పుకోవచ్చు..రాజకీయాలకతీతంగా అందరూ సలహాలు సూచనలు ఇవ్వాలని కోరుతున్నా..

# ఘనంగా మహాత్ముడి 76వ వర్ధంతి

### - యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత జాతిపిత

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి**

కరకగూడెం మండలం, కరకగూడెంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ స్మారక కరకగూడెం మేనేజర్ నాగ బండి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జాతి పిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన గాంధీ స్మారక నిధి స్టేట్ బోర్డ్ చైర్మన్ జి.వి సుబ్బారావు, స్టేట్ బోర్డ్ సెక్రటరీ కే. రంగారావు, స్టేట్ బోర్డ్ మెంబర్. చందా లింగయ్య మాట్లాడుతూ, అహింసా అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన సమరయోధుడు యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రధాత జాతిపిత మహాత్మా గాంధీని, ఆయన చూపిన శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీజీ అని కొనియాడారు. భారత స్వాతంత్ర్య పోరాటాన్ని, గాంధీజీని విడదీసి చూడలేం, అలాంటి మహాత్ముడి జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అని



అన్నారు. ఈ కార్యక్రమంలోప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పలు పార్టీ నాయకులు, ప్రముఖులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు, గ్రామస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియూసిలో బీటీపీఎస్ కాంట్రాక్ట్ కార్మికుల చేరిక



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి** మణుగూరు తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్-327 (ఐఎన్టియూసి అనుబంధ సంస్థ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిటిపిస్ లో పని చేస్తున్న వివిధ కంపెనీల కార్మికులు బిటిపిస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ లో జాయిన్ అవ్వడం జరిగింది. తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్-327 (ఐఎన్టియూసి అనుబంధ సంస్థ) రాష్ట్ర నాయకులు బానోత్ క్రిష్ణ నాయక్ కండువా కప్పి వారిని యూనియన్ లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు అండగా ఉంటామని,కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని వారికి ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, కార్మికులకు ఏటువంటి సమస్య వచ్చిన ఐఎన్టియూసి నాయకుల దృష్టికి తీసుకొని రావాలని వాటి పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియూసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎండీ కిమత్ మియా, సుధాకర్, శంకర్, పద్మారావు, ధనలక్ష్మి కాంట్రాక్ట్ కార్మికుల నాయకులు షేక్ ఆసిఫ్ పాషా, గాదె శేషగిరి రావు, వెన్నమల్ల సామ్రాజ్యం, రవీందర్, పీర, సాంబశివరావు, క్రిష్ణ,చాంద్ పాషా,రాము కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి**

కరకగూడెం మండలం, గొల్లగుడెం గ్రామానికి చెందిన జిగట లక్ష్మయ్య (60) ఇటీవల మరణించగా, విషయం తెలుసుకొని వారి దశదిన కర్మలకు నిమిత్తం కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఈ కార్యక్రమంలోజడ్పీటీసీ కొమరం కాంతారావు, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఏళ్ళబోయిన సత్యం, దొంతు మల్లయ్య, ఏళ్లబోయిన బుచ్చయ్య, వడ్లకొండ సాంబశివరావు, ఇర్పా సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేవలకు గుర్తుగా చిరు సన్మానం.

### తాళ్లగొమ్మూరు సర్పంచ్ కోయల పుల్లారావు పాలకవర్గానికి చిరు సన్మానం.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి**

భూర్గంపాడు మండలం తాళ్లగొమ్మూరు గ్రామ సర్పంచ్ కోయల పుల్లారావు తమ పదవీకాలంలో తనతో పాటుగా ఇంతకాలం గ్రామంలో సేవలందించిన తోటి వార్డు సభ్యులకు మరియు పంచాయితీ సిబ్బందికి పారిశుధ్య కార్మికులకు తమ సేవలకు గుర్తుగా వారికి షాలువా కప్పి తినేటి విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు సర్పంచ్ కొయ్యల పుల్లారావు పంచాయతీ సెక్రెటరీ మురళీమోహన్ ఉపసర్పంచ్ ముత్యాల పార్వతి వార్డ్ సభ్యులు బూరం అర్జున్,సరియం కౌసల్య, మారం రవి, అదనపు ధనలక్ష్మి, చీమల వలస లక్ష్మి మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# సర్పంచ్ గా రామ్ రెడ్డి సేవలు మరువలేనివి

### - జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్.



**కరీంనగర్:(జనవహిణి బ్యూరో భానుబాబు)-**

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన బిఅర్ఎస్ సీనియర్ నాయకులు చెప్యాల నారాయణరెడ్డి తండ్రి చెప్యాల రాంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. చిగురుమామిడి జెడ్పిటిసి సభ్యులు, జెడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మంగళవారం రోజున వారి స్వగృహానికి వెళ్ళి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతుని చిత్ర పటానికి పూల మాల సమర్పించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అనంతరం జడ్పిటిసి రవీందర్ మాట్లాడుతూ ముదిమాణిక్యం గ్రామనికి సర్పంచిగా పదవి కాలంలో గ్రామంలో ఎన్నో సేవలు చేశాడని గుర్తు చేశారు. వారి సేవలను గ్రామ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని అన్నారు. వారి వెంట గ్రామ సర్పంచ్ జక్కుల రవీందర్, లక్ష్మీచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి చందు, సురేందర్ రెడ్డి రాజిరెడ్డి, ప్రతాపరెడ్డి విలేకరులు రాకం అనిల్, సాన్నాయిల భరత్ తదితరులు ఉన్నారు.

# కుష్టి వ్యాధి నివారణకు కృషి చేయాలి

-



**పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)**

కుష్టి వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు.రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ప్రపంచ కుష్టి వ్యాధి నివారణ దినోత్సవం ఏర్పాటు చేసారు. కుష్టి వ్యాధి నివారణకు కృషి చేయాలి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పెండ్లి రమ్య, ఎంఎల్ హెచ్ పీ కఠ్రావుల. నవ్యశ్రీ, వార్డ్ సభ్యులు బొంగురాల రవి, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, ఏ.ఎన్.ఎం అంగూరి.విజయ లక్ష్మి, గడ్డం సునీత,మేడ స్వరూప,పంజా సంపత్,పోస్టు మాస్టర్ వెంకన్న, జక్కుల ఆశాలు అంగూరి రమేష్, గుండ రాధయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుష్టి వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

-



**పెద్దపల్లి: రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్).** ..రామగిరి మండలం, కల్వచర్ల గ్రామంలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ప్రపంచ కుష్టి వ్యాధి నివారణ దినోత్సవం సర్పంచి గంట పద్మ వెంకటరమణారెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేము కనుకయ్య ఏఎన్ఎం తార ఆశా వర్కర్స్ విజయ స్వప్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేత



**పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్బీ)** రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన కాడారి లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం వారి కుటుంబానికి మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణా రెడ్డి 5 వేలు, వార్డ్ సభ్యులు బూస బాపన్న 1 వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

# ఆర్జీ-3 ఏరియాలో పర్యటించిన జి.ఎం సర్వే



**పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)**

సర్వే జనరల్ మేనేజర్ కార్పొరేట్ శ్రీ పి. శశికాంత్ రవి మంగళవారం ఆర్జీ-3 ఏరియాలోని ఓ.సి.పి-2 ఉపరితల గని సందర్శించి, వ్యూ పాయింట్ నుండి పని స్థలాలను పరిశీలించారు. అలాగే పని స్థలాల గురించి సర్వేపటంలో విశ్లేషించి మైన్ జీవితకాలము పెంచే విధంగా ఏలాంటి ప్రణాళికలను రూపొందించుకోవాలన్న విషయాలను సంబంధిత అధికారులకు సూచించారు. ఆయనతోపాటు ఏరియా సర్వే అధికారి ఎం.డి. జైనుల్లా బద్దిన్, డీజీఎం సర్వే కార్పొరేట్ పి. వెంకటేశ్వర్లు, సర్వే అధికారి జి. ఎల్. రాజు లతో పాటు ఇతర అధికారులు ఉన్నారు.

## అశ్వాపురం వైస్ ఎంపిపిపై అవిశ్వాసం

- 8మంది ఎంపీటీసీలు
- సంతకాలతో కూడిన నోటీస్ ఆర్టిఓకి అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజనవహిణి ప్రతినిధి**

అశ్వాపురం మండలం వైస్ ఎంపిపి కంచుగట్ల వీరభద్రంపై అవిశ్వాసం కు ఎనిమిది మంది ఎంపీటీసీ సభ్యుల సంతకాలతో భద్రాచలంలో ఆర్డీఓ మంగిలాల్ ను ఎంపీటీసీలు కలిసి అవిశ్వాస నోటీసు అందజేశారు. 12 మంది ఎంపీటీసీలలో ఏనిమిది మంది ఎంపీటీసీలు అవిశ్వాసంకు మద్దతు తెలిపేందుకు నిర్ణయించుకోవడంతో అధికారులు త్వరలో అవిశ్వాసంపై నిర్ణయం తీసుకోనున్నారు.

## త్యాగమూర్తుల ఆదర్శం అందరికీ తెలియజేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 30 (జనవాహిని న్యూస్):** భారత స్వతంత్ర పోరాటంలో ఎందరో మహానీయులు తమ ప్రాణాలను అర్పించి అమరులుగా నిలిచారని, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ, బావి తరాలకు తెలియపరచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అమరులను స్మరిస్తూ రెండు నిమిషాల మౌనాన్ని పాటించారు. జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దోపిడీ రహిత సమాజం నిర్మాణమే శ్రీనివాస్ రెడ్డికి నివాళి

**- మొండికుంటలో కొల్లు శ్రీనివాస్ రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించిన బొల్లోజ అయోధ్య**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజనవహిణి ప్రతినిధి**

అశ్వాపురం : దోపిడీ రహిత సమాజ నిర్మాణమే అమరజీవి కొల్లు శ్రీనివాసరెడ్డికి నివాళులు అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజ్ అయోధ్యచారి అన్నారు. మంగళవారం ఉదయం మొండికుంటలోని సిపిఐ కార్యాలయం వద్ద గల శ్రీనివాస్ రెడ్డి విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించి, జరిగిన 9వ వర్ధంతి సభలో ఆయన ప్రసంగిస్తూ. ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు బలమైన ప్రజా పోరాటాల నిర్మించి శ్రీనివాస్ రెడ్డి ఆశయ సాధనలో కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పినపాక నియోజకవర్గ ఇన్చార్జ్ సైరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి, మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమట వెంకటేశ్వరరావు,సిపిఐ అశ్వాపురం మండల



కార్యవర్గ సభ్యులు, కమటం సురేష్, దంతాల జగదీష్, దండి నాగేశ్వరరావు, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, సీనియర్ నాయకుడు కందాల వెంకటరెడ్డి, జాలే రామకృష్ణారెడ్డి, అంబు జమ్మమ్మ, కుటుంబ సభ్యులు కొల్లు లింగారెడ్డి, కొల్లు ఆశ, చంద్రశేఖర్ రెడ్డి వికాస్ రెడ్డి కందాల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల ఫోటో వీడియోస్ వెల్ఫేర్ ఎన్నిక

**- అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నికైన వన్నం కృష్ణమోహన్**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి** మణుగూరు మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు సజావుగా జరిగాయి.. అధ్యక్ష పదవి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.. ఈ ఎన్నికలకు జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్నేహపూరిత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ ముగిసింది.. ఈ ఎన్నికల్లో 46 మామిడి సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 45 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.. పోలింగ్ అనంతరం వేణు రెస్టారెంట్ లో కౌంటింగ్ ప్రక్రియ ముగిసింది.. వన్నం కృష్ణ మోహన్ కి 38 ఓట్లు పడగా మరో అభ్యర్థి సత్యనారాయణ కి 7 ఓట్లు వచ్చాయి .. సత్యనారాయణ పై కృష్ణ మోహన్ 31 ఓట్ల మెజారిటీతో భారీ విజయం సాధించారు.. గెలిచిన నూతన అధ్యక్షుడు కృష్ణ మోహన్ మాట్లాడుతూ నా పై నమ్మకం తో నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.. సంఘ అభివృద్ధి తన వంతుగా ప్రయత్నం చేస్తానని సభ్యులకు ఎటువంటి సమస్యలు ఉన్నా పక్షపాతం లేకుండా సహకరిస్తానని అన్నారు. జిల్లా కమిటీ సభ్యుల ముందు నూతన ప్రధాన కార్యదర్శిగా పుసులూరి శ్రీనివాస్.. కోశాధికారిగా ఎంఆర్ఎస్ శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు.. జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీకి నియామకపత్రాలు అందచేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వేముల నర్సింహా రావు, గుణగంటి సారయ్య, జిల్లా అధ్యక్షుడు కీసర సుధాకరరెడ్డి, జిల్లా కోశాధికారి రామకృష్ణ, జిల్లా ఎన్నికల అధికారి పంపన రమేష్ మణుగూరు మండల ఎన్నికల అధికారులు కరుణాకర్, సీరియాల సురేష్ మరియు మణుగూరు మండల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్లు పటిష్టంగా అమలు పరచాలి

**- మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి** మహిళా రిజర్వేషన్లు పటిష్టంగా అమలుపరచాలని, అన్ని రంగాల్లో మహిళలు రాణించినప్పుడే మహిళా సాధికారిక ఏర్పడుతుందని మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి అన్నారు.. సోమవారం నాడు మహిళా సమైక్య మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని విద్యా ఉద్యోగం ఉపాధి అవకాశాలలో మహిళలు నేటికి రాణిస్తున్నప్పటికీ, అక్కడక్కడ మహిళలపై నేటికీ అఘాయిత్యాలు జరుగుతున్నాయని, మహిళా రక్షణకు ప్రతిష్ట చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామాల్లో మహిళా కమిటీలు




ఏర్పాటు చేయాలని సభ్యత్వాలు త్వరితగతి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50% రిజర్వేషన్ పటిష్టంగా అమలుపరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో "మహిళా సమైక్య మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు బోలగాని సమ్మక్క, నాగేళ్ల నిర్మల మరియు నాయకురాలు పాయం లక్ష్మి, అజ్మీర బద్రి, నాగేళ్ల ప్రమీల, జగ్గు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నరు.

# ఫిబ్రవరి 5న కొడంగల్ కు ముఖ్యమంత్రి రాక.

**- ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా అధికార యంత్రాంగం**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 30 (జనవాహిని న్యూస్)**:ఫిబ్రవరి 5న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కొడంగల్ నియోజకవర్గంలో పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, వికారాబాద్, నారాయణపేట అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ లింగ్యా నాయక్, మయాంక్ మిట్టల్ లతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కొడంగల్ నియోజకవర్గంలో చేపట్టే వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ చర్చించారు.
ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా వెంకటేశ్వర స్వామి దేవస్థాన దర్శనం, హెలి ప్యాడ్, పార్కింగ్ , రాఘవేంద్ర గార్డెన్ లో ఏర్పాట్లను పరిశీలించి కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ పర్యటనలో కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తాండూర్ ఆర్డీవో శ్రీనివాస రావు, డిఆర్డివో పిడి కృష్ణన్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, రెవిన్యూ, పంచాయతీ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.
అనంతరం కోస్గి పట్టణ కేంద్రంలో హెలిప్యాడ్ ప్రాంతాన్ని ఉన్నత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.



# హస్తం గూటికి పోతారం(ఎస్) ఉపసర్పంచ్

### మంత్రి పొన్నం ఆధ్వర్యంలో చేరిక హుస్నాబాద్....



(తౌటు దిలీప్ హుస్నాబాద్ రిపోర్టర్)

పోతారం (ఎస్) గ్రామ ఉపసర్పంచ్ దొంతరవేని శ్రీనివాస్ రాష్ట్ర రవాణా, బీ.సీ. సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొంతరవేని శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ గతంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా పని చేసాను అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాపాలనకు ఆకర్షితులై పార్టీలో మళ్ళీ చేరడం జరిగిందన్నారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేందుకు నా వంతు కృషి చేస్తాను అని ఆయన పేర్కొన్నారు. పార్టీలో చేరికకు సహకరించినా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు, పోతారం(ఎస్) గ్రామశాఖ అధ్యక్షుడు పోతుగంటి బాలయ్య, మాజీ ఎంపీటీసీ హరిబాబు, జగ్గారెడ్డి, దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు.

## జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



పటాన్చెరు జనవరి 30 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

సంగారెడ్డి జిల్లా జిన్నారం గ్రామపంచాయతీ ఆవరణలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది వార్డ్ సభ్యులు శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మునికి నివాళులు అర్పించారు వారు మాట్లాడుతూ అహింస సత్యం అనే వస్త్రాలతో స్వాతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించి బానిస సంకెళ్లు నుంచి దేశాన్ని విముక్తి కల్పించిన మహనీయుడని వారు కొనియాడారు ప్రతి ఒక్కరూ మహాత్ముని అడుగుజాడల్లో నడవాలని మహాత్ముని సిద్ధాంతాలు పాటించాలని వారు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదయ్య బాలరాజ్ యాదయ్య తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళి.

### - బీజేపీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు.



నంద్యాల ప్రతినిధి. జనవరి 30. జనవాహిణి న్యూస్.

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చౌక్ లో ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పూలమాలలు వేసి ఆ మహాత్మానికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు కాశెట్టి చంద్రశేఖర్, గంగాధర్, ఉపేంద్ర, లక్ష్మి రెడ్డి, చల్ల మధు, మహిళా నాయకులు స్వాతి, అరుణ, మధుర, పద్మ, బీజేపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆ మహాత్మానికి నివాళులర్పించడం జరిగింది.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందివ్వాలి

### - సిద్దిపేట జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.ఫిరంగి .





సిద్దిపేట జిల్లా :(హుస్నాబాద్ జనవాహిని ప్రతినిధి టి. రాజేందర్)

లిఆహారంలో నాణ్యత లోపం ఉండకూడదు . లిహాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. లిగిరిజన ఆశ్రమ పాఠశాల వర్కర్ల శిక్షణ శిబిరంలో సిద్దిపేటజిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.ఫిరంగి.గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరియు హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి పోషక పదార్థాలు ఎక్కువగా ఉండే కూరగాయలు వాడడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం ఫిరంగి అన్నారు సిద్దిపేట జిల్లా గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలలు,హాస్టల్లో మరియు పోస్టుమట్రిక్ వసతి గృహాలలో పనిచేయుచున్న నాలుగవ తరగతి ఉద్యోగులు వంట మనుషులు మరియు కమాటి ,వాచ్ మెన్ ఉద్యోగులకు రెండు రోజుల శిక్షణ శిబిరం నిర్వహించారు ఈ శిక్షణ శిబిరంలో మంగళవారం జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మాట్లాడుతూ వసతి గృహంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వండే ఆహార పదార్థాలు తాజాగా ఉండాలని భోజనం ఎప్పటికప్పుడు వేడివేడిగా వండి విద్యార్థిని విద్యార్థులకు అందించినట్లయితే పిల్లలు ఆరోగ్యవంతంగా ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని అన్నారు అందుకు వసతిగృహ సిబ్బంది సమష్టి సహకారం ఎంతో అవసరమని అన్నారు .ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి అనసూయ, సిపిడిఓ అధికారి జయమ్మ,ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసి ,మిర్జాపూర్ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండ శ్రీనివాస్, పోస్టుమట్రిక్ కళాశాల వసతి గృహం డైరెక్టర్ లావుడ్య బిక్షపతి, హుస్నాబాద్ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనాథ్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# తహసీల్దార్లు.. ఎంపీడీవోలు..హెడ్మాస్టర్లు.. స్కూల్ అసిస్టెంట్లు..!

### -పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల జాబితా సిద్ధం

### -ప్రభుత్వానికి పంపిన కలెక్టర్లు

-హైదరాబాద్: రాష్ట్రంలో వచ్చే నెల 1న సర్పంచుల పదవీకాలం ముగుస్తుండడంతో పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల నియామకానికి రంగం సిద్ధమైంది. ఈ మేరకు జాబితాలను కలెక్టర్లు ప్రభుత్వానికి పంపించారు. రాష్ట్రంలో మొత్తం 12,777 గ్రామ పంచాయతీలున్నందున వీటికి అవసరమైన మేరకు నియామకాలు జరగాలన్న ప్రభుత్వ సూచన మేరకు నిర్ణీత నమూనాలో కలెక్టర్లు జాబితాలను రూపొందించారు. ప్రతి అధికారి హోదా, ఏ గ్రామానికి ప్రత్యేకాధికారిగా ఉంటారు.. సెల్‌ఫోన్ నంబరు, వారు నిర్వహించే శాఖ తదితర సమాచారాన్ని క్రోడీకరించారు. 12 వేల మందికిపైగా అధికారులు, సిబ్బంది అవసరం ఉన్నందున ప్రస్తుతం దీర్ఘకాలిక సెలవులో ఉన్న వారిని వెంటనే విధుల్లో చేరాలని కలెక్టర్లు సమాచారం ఇచ్చారు.??29న ఉత్తర్వులు!: ప్రత్యేకాధికారుల నియామకానికి సంబంధించి ఈ నెల 29న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిసింది. వచ్చే నెల 1న సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నందున అంతకంటే ముందే ప్రత్యేకాధికారులు గ్రామాలను సందర్శించి రికార్డులను స్వాధీనం చేసుకోవాలని.. ఆయా పంచాయతీలపై అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వం నిర్దేశించనుంది.



వీరే ప్రత్యేకాధికారులు..: తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీరాజ్ సహాయ ఇంజినీర్లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ (మిషన్ భగీరథ) సహాయ ఇంజినీర్లు, సమగ్ర శిశు అభివృద్ధి సేవాసంస్థ (ఐసీడీఎస్) సూపర్‌వైజర్లు, మండల విద్యాధికారులు, వ్యవసాయాధికారులు, పశువైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లు, ఉద్యాన అధికారులు, ఉప తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మండల పరిషత్ సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వ్యవసాయ విస్తరణాధికారులు, టైపిస్టులు, గెజిటెడ్ హెడ్మాస్టర్లు, హెడ్మాస్టర్లు, స్కూలు అసిస్టెంట్లు

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష






కామారెడ్డి, జనవరి 30, జనవాహిణి ఫిబ్రవరి 1 నుండి 15 వరకు మూడు దపాలలో జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చీఫ్ సూపెరింటెండెంట్లు, శాఖపర అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెట్లు, శాఖపర అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ వచ్చే నెల 1 నుండి 15 వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 నుండి 1 గంట వరకు మధ్యాన్నం 2 నుండి 5 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహింపబడతాయని ఇందుకు సంబంధించి అందజేసిన మార్గదర్శాకల మేరకు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. అభ్యర్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. . థియరీ పరీక్షలు ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 14 వరకు జరుగుతాయన్నారు. ఇట్టి పరీక్షల నిర్వ్హణకు కామారెడ్డి, బిచ్కుంద, బాన్సువాడలలో 50 కేంద్రాలలో నిర్వహించనున్నామన్నారు. పరీక్షా కేంద్రాలలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, వాటి నిఘాలో పరీక్షా పేపర్లు ఓపెన్ చేయాలన్నారు. నిబంధనల మేరకు ఓ.ఎం.ఆర్. షీట్ విద్యార్థులకు అందజేస్తూ హాజరు రికార్డ్ చేయాలని అన్నారు. మాల్ ప్రాక్టీస్, , మానవ తప్పిదాలు జరగకుండా చూడాలని, ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉండాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, పరీక్షా కేంద్రాల చుట్టూ పోలిసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కారక్రమంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, ఎగ్జామినేషన్ కమిటీ సభ్యులు శ్రీనాథ్, నాగేశ్వరయ్య, చిఎఫ్ సూపెరింటెండెంట్లు, శాఖాధికారులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీ కి నివాళు లర్పించిన...నంద్యాల జెడ్పీటీసి గోపవరం గోకుల్ కృష్ణ రెడ్డి

నంద్యాల ప్రతినిధి. జనవరి 30. జనవాహిణి న్యూస్.

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నంద్యాల పట్టణం లోని గాంధీచౌక్ లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నంద్యాల జెడ్పీటీసి గోపవరం గోకుల్ కృష్ణ రెడ్డి. ఈ కార్యక్రమంలో నాయకులు అమరనాథ్ రెడ్డి,హుస్సేన్ రెడ్డి,దస్తగిరి,వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

